

సమావేశంలో మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

# మాదిగల ఆత్మబంధువు మంత్రి జగదీశ్‌రెడ్డి

- లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటాం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే పదేండ్లు వెనక్కి..
- సీఎం కేసీఆర్‌తోనే ఎస్సీ వర్గీకరణ
- దళితులు తలెత్తుకునేలా చేసింది సీఎం కేసీఆరే..
- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి

బొడ్రాయిబజార్, నవంబర్ 20 : మాదిగ సమాజం ఏకమై తమ బతుకులను బాగు చేసిన బీఆర్ఎస్‌కు అండగా ఉండి ఆ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సూర్యాపేట నియోజక వర్గం నుంచి మంత్రి జగదీశ్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తామని తెలిపారు. తెలంగాణలో పూలే, అంబేద్కర్ ఆలోచనలను అక్షరాల అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్‌కే టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు అని వెల్లడించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డికి మద్దతు ప్రకటించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికే అసెంబ్లీలో బిల్లు ఆమోదించడంతో పాటు ప్రధాని మోదీని కలిసి విన్నవించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మాదిగలు మరో పదేండ్లు వెనక్కి వెళ్తారన్నారు. బీజేపీ మనువాద పార్టీ అని, ఎస్సీ వర్గీకరణ హామీ ఇచ్చి చేయకపోగా దళితులపై దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న ఆ పార్టీకి ఓటేసేది లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణకు పూర్తి వ్యతిరేకమని, వైఎస్సార్ హయాంలోనే జరగాల్సిన వర్గీకరణ చేయకుండా మాదిగలను పొట్టనపెట్టుకున్నట్లు దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీఆర్ఎస్ రెండడుగులు ముందుకేసిందని అందుకే ఆ పార్టీకి తాము మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా సమాజంలో ఎవరైనా ఎదుగాలంటే జ్ఞానం అవసరమని, అలాంటి జ్ఞానాన్ని దళితులకు అందించేందుకు 262 సాంఘిక సంక్షేమ పాఠశాలలు, బీసీలకు 328 పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. దళితుల దారిద్ర్యాన్ని పారదోలేలా, వారు సమాజంలో తలెత్తుకుని జీవించేలా సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు కొనియాడారు. దళిత బంధును రాష్ట్రంలో 17 లక్షల మందికి అమలు చేయడాన్ని తామంతా స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పట్టణానికి చెందిన పాలడుగు పరశురాములు టీఎమ్మార్పీఎస్‌లో చేరారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబూమాదిగ, రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్, పట్టణాధ్యక్షుడు ఏర్పుల సాయి, బచ్చలకూరి నాగరాజు, కడప పెంటయ్య, దుబ్బ రమేశ్, మేడి నరసింహ, మామిడి సైదయ్య, పిడమర్తి విజయ్ పాల్గొన్నారు.

## అదనపు బ్యాలెట్ యునిట్లకు ఎఫ్ఎల్‌సీ



బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, నవంబర్ 20 : జిల్లాకు వచ్చిన అదనపు బ్యాలెట్ యూనిట్లుకు ఎఫ్ఎల్ సీ(ఫస్ట్ లెవల్ చెకింగ్) చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదాంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ఎఫ్ఎల్‌సీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూడు నియోజక వర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎక్కువగా ఉండడం వల్ల అదనపు బ్యాలెట్ యూనిట్లు తెప్పించడం జరిగిందన్నారు. వాటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎఫ్ఎల్‌సీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం వాటిని నియోజక వర్గాలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సవరాల సత్యరాయణ, అబీద్, కరుణాకర్, స్టాలిన్ పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగింపునకు కారు గుర్తుపై ఓటేయాలి

- మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత



సూర్యాపేట టౌన్ : 22వ వార్డులో ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

సూర్యాపేట టౌన్, నవంబర్ 20 : పదేండ్లుగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న అభివృద్ధి పాలన మునుముందు కొనసాగాలంటే మరోమారు బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి జగదీశ్‌రెడ్డి గెలిపించాలని మంత్రి సతీమణి సునీత ప్రజలను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 21, 22, 36వ వార్డులో ఇంటింటికీ తిరిగి పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సూర్యాపేటలో రెండు మినీ ట్యాంక్‌బండ్‌లు, మెడికల్ కళాశాల, సుందరమైన రోడ్లు, సెంట్రల్ లైటింగ్, పచ్చదనం, మహాప్రస్థానం ఇలా చెప్పుకుంటూ పోతే పదేండ్లలో ఎంతో అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. అభివృద్ధి పాలన మునుముందు కొనసాగాలంటే నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. అలాగే మంత్రి జగదీశ్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి పట్టణంలోని 15వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, వార్డు అధ్యక్షుడు మోత్కూరి సందీప్, తండు శ్రీనివాస్‌గౌడ్, మద్దికుంట్ల చింటూ పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : 15వ వార్డులో ఇంటింటికీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి

చివ్వెంల : మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలుపును కాంక్షిస్తూ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, జిల్లా నాయకులు రౌతు నర్సింహారావు, గుర్రం సత్యనారాయణరెడ్డి, పర్వతం తిరుపయ్య, కోటయ్య, సైదులు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చివ్వెంల : వల్లభాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### మంత్రి జగదీశ్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలి

పెన్‌పహాడ్ : మంత్రి జగదీశ్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరుతూ సర్పంచ్ షేక్ షరీపుద్దీన్ మండలంలోని సింగారెడ్డిపాలెం, జానారెడ్డినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ వ్యవసాయ క్షేత్రాల్లోని మహిళలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేర్ల లింగయ్య, వార్డు సభ్యులు కలెంచర్ల నర్సయ్య, జానమ్మ, కృష్ణ, శైల జ, లింగానాయక్, మల్లయ్య పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెం వ్యవసాయ క్షేత్రంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్‌లో దళితులను అణగదొక్కుతున్న పటేళ్లు

- పార్టీ మారిన వారికే టికెట్లు, పదవులు
- ఆ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రవిబాబు



మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రవిబాబు

బొడ్రాయిబజార్, నవంబర్ 20 : కాంగ్రెస్ పార్టీలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పటేళ్లు దళితులను అణగదొక్కుతున్నారని.. అందుకు తానే ఒక ఉదాహరణ అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ అనుములపురి రవిబాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన గోడు వెల్లబోసుకున్నారు. తన తండ్రి అనుములపురి పరంధాములు సూర్యాపేట నియోజక వర్గ ఎమ్మెల్యేగా విశేష సేవలు అందించినట్లు చెప్పారు. ఆయన స్ఫూర్తి, ఇందిరా, రాజీవ్‌గాంధీల ఆదర్శంతో 40 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం పార్టీలో పటేళ్ల పెత్తనం నడుస్తుందని దళితులకు గుర్తింపు లేకుండా అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ముందు పార్టీలోకి వచ్చిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు చెప్పారు. రేవంత్‌రెడ్డి తెలంగాణాలో పొడిచేది ఏం లేదని పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని చంద్రబాబుకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పార్టీలో కష్టపడి పని చేసే వ్యక్తులకు గుర్తింపు లేదని తుంగతుర్తి నియోజక వర్గంలో గుడిపాటి నర్సయ్య, ప్రీతమ్‌కు టికెట్లు ఇవ్వకుండా చేసిన రాజగోపాల్‌రెడ్డి మందుల సామేల్‌కు టికెట్ ఇప్పించారని దుయ్యబట్టారు. మందుల సోమేల్ కోమటిరెడ్డి బినామీ అని, సామేల్‌ను అడ్డం పెట్టుకుని తుంగతుర్తిలో ఇసుక దందా చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తనకు తగిన గుర్తింపు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని చెప్పారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పంగరెక్క సంజయ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె.రాజేశ్, జలీల్, నామ రాకేశ్, విజయ్ భాస్కర్, నిధి, కుమార్, వడ్డె రాజు పాల్గొన్నారు.

## మిల్లర్ల సంక్షేమానికి కృషి చేయాలి

- రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్



ప్రమాణ స్వీకారం చేస్తున్న రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

బొడ్రాయిబజార్, నవంబర్ 20 : మిల్లర్ల సంక్షేమానికి సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేయాలని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మొరిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ది సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేసన్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా బోనాల రవీందర్, అధ్యక్షుడిగా వెంపటి మధుసూదన్, ఉపాధ్యక్షుడిగా కొండమీది గోవిందరావు, ప్రధాన కార్యదర్శిగా దొంగరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా సుందరి నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా పశ్య నవీన్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో అంగిరేకుల నాగార్జున, బొలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, బ్రహ్మదేవర సీతయ్య, గవ్వ ప్రభాకర్, కొంపెల్లి నర్సిరెడ్డి, నీల సత్యనారాయణ, కాసం జగన్ పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **THORRUR Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **GUNDAGANI SURYAPRAKASH, S/O. SOMAIAH,** Resident of H.No. 1-43, Ganugubanda Village and Mandal of Tungathurthy Nalagonda Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ నల్లగొండ, మండల పరిషత్తు సూర్యాపేట గ్రామ పంచాయితి బోర్డు గాంధీనగర్ పిల్లలమర్రి రెవిన్యూ గ్రామ శివారునందు గల సర్వే నెం. 294 లో ప్లాటు నెం. 110, విస్తీర్ణము 180.00 చ.గజములు సరియగు 150.50 చ.మీటర్లు గల ఖాళీ స్థలము ఇంటీరియర్ రెసిడెన్షియల్ ఏరియాలో యుండి ఈ దిగువ హద్దులు కలిగి ఉన్నది. హద్దులు: ఉత్తరం: ప్లాటు నెం. 109, దక్షిణం: ప్లాటు నెం. 111, తూర్పు: ప్లాటు నెం. 113, పడమర: 25 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117